## మొక్కలు నాటడం సామాజిక బాధ్యత : డి ఆర్ డి ఓ



మెదక్, ( 2025 మార్చ్ 04 వుదయం ప్రతినిధి : మంగళవారం నార్సింగి మండలం భీమ్రావుపల్లి గ్రామపంచాయతీలో నా మొక్క నా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా డిఆర్డిఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొక్కలు నాటిన డిఆర్డిఓ అనంతరం మాట్లాడుతూ... ప్రతీ గ్రామంలో మొక్కలను నాటి అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించడం సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సిసిఎస్, టి ఏ, వివోఏఎస్, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గ్రౌండింగ్ స్థలాల పరిశీలన...

### జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్







కోరుట్ల మార్చి 04 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం నిర్దేశించిన ఇండ్ల నమూనా ప్రకారం లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలన్నారు మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం ఎర్రపూర్ గ్రామం ఎర్రపూర్ తండా కథలాపూర్ మండల పోసానిపేట్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల యొక్క స్థలాలను సంబంధిత అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నమూనా ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం ప్రక్రియను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన వారికి మొదటి దశలో బేస్మెంట్ లేవల్ లో 1 లక్ష రూపాయలు గోడల నిర్మాణం దశలో 1 లక్ష రూపాయలు స్లాబ్ దశలో 2 లక్షల రూపాయలు మిగతావి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుని కలర్ వేసిన తరువాత 1 లక్ష రూపాయలు ప్రభుత్వం నుండి కేటాయించబడుతుందన్నా గృహ నిర్మాణ మేస్త్రీలు కార్మికులు సకాలంలో ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు సహకారం అందించాలని తెలిపారు గృహ నిర్మాణ ఇందిరమ్మ యాప్ లో పొందుపరిచే విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు డిపిఓ మధన్ మోహన్ డిఈ హౌసింగ్ ప్రసాద్ ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం నీ ఆకస్మిక తనిఖీ...

### జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్







కోరుట్ల మార్చి 04 (వుదయం ప్రతినిధి) మంగళవారం మెట్ పెల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం ని తనిఖీ చేసి పలు రిజిస్టర్ లను పరిశీలించిన
జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఈ పాస్ ద్వారా మాత్రమే రైతులకు అమ్మకాలు జరపాలని సూచించారు ఒక రైతుకు ఎన్ని యూరియా బస్తాలు ఇస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రవేట్ ఫర్టిలైజర్స్ ద్వారా ఎలా అమ్మకాలు జరుపుతున్నారని వివరాలు
తెలుసుకున్నారు యూరియా బస్తాలు ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మకాలు జరపాలని అధికారులకు తెలిపారు స్టాక్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకొవాలని పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేయాలని సూచించారు పట్ట పాస్ బుక్ ద్వారా ఎకరాల చొప్పున యూరియా అమ్మకాలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు డీఎస్ఒ డిపిఓ మధన్ మోహన్ ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# లైన్ మెన్ దివాస్ వేడుకలు

## ముఖ్యఅతిథిగా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శాలిమా నాయక్





మెట్ పల్లి మార్చి 04 (వుదయం విలేఖరి) విద్యుత్ వినియోగదారుల సేవలో నాణ్యమైన పారదర్శకమైన సేవలు అందించడంలో లైన్ మెన్ పాత్ర ప్రశంసనీయమని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శాలిమా నాయక్ అన్నారా మంగళవారం లైన్ మెన్ దివ సందర్భంగా మెట్పల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాలిమానాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక వ్యవసాయ పురోభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కొరకు క్షేత్రస్థాయిలో లైన్ మెన్ లు అహోరాత్రులు శ్రమించి మంచి సేవలు అందిస్తున్నారని సిబ్బందిని కొనియాడారు లైన్ మెన్ పనికి ఉపేక్షించేటప్పుడు ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రమాదాల నివారణకు పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకోవాలని సూచించారు తద్వారా తమతో పాటు ఇతరులను వేసవికాలంలో ఇంటర్మీడియట్ పరీక్షలు రంజాన్ తదితర ముఖ్యమైన సందర్భాల్లో అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రంలో ఐటీరంగం పరిశ్రమల కొరకు వేలాది కోట్లు విదేశీ పెట్టుబడులకు విద్యుత్తు రంగంలో అద్భుతమైన మౌలిక వసతులే కారణమని అందుకు క్షేత్రస్థాయిలో సిబ్బంది అవిశ్రాంత కృషి కారణమని ఏడీఈ మనోహర్ తెలిపారు కార్యక్రమ ప్రారంభానికి ముందు గతంలో విధుల్లో ఉండి అసువులు బాసిన లైన్ మెన్ ల ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్ఈ షాలిమా నాయక్ డి ఈ గంగారాములు ప్రశంస పురస్కారాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఈలు రవి అజయ్ సబ్ ఇంజనీర్లు రమేష్ అభినయ్ స్రవంతి వివిధ మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల మార్చి 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని వేములవాడ రోడ్ లో గల బీఎస్సి ప్రభుత్వ బాలికల వ్యవసాయ కళాశాలని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయానికి ఈ యొక్క కళాశాలను అనుబంధం చేయాలని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీని కలిసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు ఇటీవల కళాశాల విద్యార్థులు రోడ్డుపై బైఠాయించిన విషయాన్ని సెక్రటరీ కి తెలియజేశారు విద్యార్థులకు ప్రయోగశాల (ల్యాబ్) ఏర్పాటు మౌలిక సదుపాయాలు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు తెలంగాణ సాంఘిక సంక్షేమ సంస్థల పరిధిలో ఉన్న
కోరుట్ల మహిళ బీఎస్సి వ్యవసాయ కళాశాల
లిరాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయంతో అనుబంధంలి
ప్రతిష్టాత్మక రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయంతో అనుబంధం చేయాలని కోరారు ఈ అనుబంధం ద్వారా విద్యార్థులకు మెరుగైన వనరులు అధ్యాపకులు పరిశోధన అవకాశాలకు అందిస్తుందని తెలిపారు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ఈ అనుబంధం ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు



లిమౌలిక సదుపాయాల అభివృద్ధిలిసరిపోని కళాశాల పాఠశాల భవన సదుపాయాలు తీవ్రమైన మౌలిక సదుపాయాలు ఈ కళాశాల ఎదుర్కొంటుదని తెలిపారు బాలికల విద్యార్థులకు ముఖ్యంగా ప్రత్యేక మరుగుదొడ్లు అదనపు గదుల వంటి ప్రాథమిక సౌకర్యాలు లేవని వాటికి అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు
లిల్యాబ్ ప్రయోగశాల స్థాపనలి..
వ్యవసాయ విద్యకు శిక్షణ ప్రయోగశాల అవసరం అయినప్పటికీ ఈ కళాశాలలో ప్రయోగశాల లేదని అత్యాధునిక పరికరాలతో ఆధునిక ప్రయోగశాల స్థాపనకు అవసరమైన నిధులను అందించాలని కోరారు

## మొట్టమొదటిసారిగా మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్స



కోరుట్ల మార్చి 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ రేనే ఆసుపత్రిలో మొట్టమొదటిసారిగా మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్స మంగళవారం నిర్వహించారు ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ సెంటర్ లో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ బంగారు స్వామి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన పంజాల నర్సాగౌడ్ (72) అనే పేషెంట్ కి మోకాలు కీలు మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు అతను గత సంవత్సర కాలంగా తీవ్రమైన మోకాలు నొప్పితో బాధపడుతున్నారు ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ బంగారు స్వామి మాట్లాడుతూ సామాన్యులకు కూడా మారుమూల ప్రాంతాల్లో సైతం అసమాన్య వైద్యం అందించే లక్ష్యంతో ఉన్నామని కీలు మార్పిడి శస్త్ర చికిత్స అనేది కేవలం పట్టణాల్లోనే అందుబాటులో ఉంది అన్న సాంస్కృతికి భిన్నంగా మారుమూల గ్రామాల్లో అతి ప్రధాన సమస్యగా ఉన్న ఈ కీలు మార్పిడి ఆపరేషన్ అనేది అతి తక్కువ ఖర్చుతో కోరుట్ల రేనే ఆసుపత్రిలో అందరికీ అందుబాటులో తేవాలని ఒక మంచి లక్ష్యంతో ఇలాంటి ఆపరేషన్లు చేస్తున్నామన్నారు భవిష్యత్తులో ఇంకా వెన్నుముక ఆపరేషన్లు కూడా కోరుట్లలో నిర్వహిస్తామన్నారు ఈ ఆపరేషన్ లో అనస్థిషియా వైద్యులు డాక్టరు కటుకం జగదీశ్వర్ క్రిటికల్ కేర్ ఫిజిషియన్ డాక్టర్ షేక్ సమీర్ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు కోరుట్ల రేనే ఆసుపత్రిలో మొట్టమొదటిసారిగా మోకాలు కీలు మార్పిడి విజయవంతంగా నిర్వహించినందుకు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ స్టేట్ కౌన్సిల్ సీనియర్ సర్జన్ డాక్టర్ వై అనుప్ రావు కోరుట్ల ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రేగొండ రాజేష్ కార్యదర్శి డాక్టర్ గండ్ర కేశవ అన్వేష్ కోశాధికారి డాక్టర్ కటకం జగదీశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు

## జగిత్యాల జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ తనిఖీలు...

### అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ల్యాబొరేటరీ సీజ్



జగిత్యాల మార్చి 04 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణ కేంద్రంలో అనుమతి లేకుండా నిర్వహించబడుతున్న
ల్యాబొరేటరీలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తన సిబ్బందితో తేదీ 4 3 2025 మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఇందులో భాగంగా పాత బస్టాండ్ సమీపంలో గల దుర్గా ల్యాబ్ ను సీజ్ చేయడం జరిగింది అంతేకాకుండా సమీపంలోని లక్ష్మీలాబ్ మూసి ఉండడం వలన వెంటనే రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఫోన్ సంభాషణ ద్వారా ఆదేశించడమైనది జంబిగద్ద సమీపంలో గల కేరళ సీజ్ చేశారు తేజస్విని ల్యాబ్ మోసి ఉండడం వలన వెంటనే రిజిస్ట్రేషన్ కొరకు దసరా కాస్త తీసుకోవాల్సిందిగా ఫోన్ సంభాషణ ద్వారా ఆదేశించడం అయినది జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులు డయాగ్నస్టిక్ సెంటర్లు ఆయుష్ ఆసుపత్రులు డెంటల్ ఆస్పత్రులు కంటి ఆసుపత్రిలో మెడికల్ ల్యాబొరేటరీలు అన్నియు విధిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ 2010 క్రింద రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనదని గతంలో రిజిస్ట్రేషన్ అయిన ఆసుపత్రులు గడువు ముగియకముందు 200 కొరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు గడువు ముగిసిన పిమ్మట దరఖాస్తు చేసుకొని నాచో గడువు ముగిసిన తేదీ నుండి దరఖాస్తు చేసుకున్న తేదీ నాటికి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టివ్ రూల్ 25 (1) కింద రోజుకు వంద రూపాయల చొప్పున జరిమానా జీవించడని తెలియపరిచారు

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయం...

### కథలాపూర్ మండల కేంద్రంలో అంబరాన్నంటిన బిజెపి సంబరాలు...

### భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి

### భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి





కోరుట్ల మార్చి 04 (వుదయం ప్రతినిధి) సోమవారం రాత్రి వెలువడిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మల్క కొమురయ్య భారీ విజయం సాధించిన సందర్భంగా టీచర్స్ అందరికి ధన్యవాదాలు తెలుపుతూ మంగళవారం కథలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణి చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరావు పిడుగు ఆనంద్ రెడ్డి గాందారి శ్రీనివాస్ కాసోజీ ప్రతాప్ కథలాపూర్ మహేష్ నరెడ్ల రవి జీవన్ రెడ్డి కంటే రాజం అందే రాజాం శ్రీకర్ రవి వీరేందర్ నరేష్ సురేష్ చారి అనీల్ వినయ్ రాజేష్ శివ రాజేష్ మధు గంగాధర్ రాజేష్ లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు

## తడి పొడి హానికారమైన చెత్త సింగల్ యూస్ ప్లాస్టిక్ పై అవగాహన...

### మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి



కోరుట్ల మార్చి 04 (వుదయం ప్రతినిధి) మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు స్వచ్ఛ సర్వేక్షన్ 2024 25 లో భాగంగా మంగళవారం పలు వార్డులలో ప్రజలకి మున్సిపల్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ మీ ఇంటి నుండి వచ్చే వ్యర్థాలను తడి చెత్త పొడి చెత్త వేరుచేసి తడి చెత్త ఆకుపచ్చ డబ్బాలో పొడి చెత్త నీలిరంగుడా బాలు వేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలి అన్నారు తడి చెత్తను కాంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేస్తున్నామని పొడి చెత్తను డి ఆర్ సి సి సెంటర్ కు తరలిస్తామన్నారు కావున పట్టణ ప్రజలు తడి చెత్త పొడి చెత్త హానికార చెత్తను వేరు చేయుటకు ప్రజలందరూ సహకరించాలని కోరారు

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి విజయకేతనం...

### కోరుట్లలో అంబరాన్నంటిన బిజెపి సంబరాలు





కోరుట్ల మార్చి 04 (వుదయం ప్రతినిధి) సోమవారం రాత్రి వెలువడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మల్కా కొమురయ్య భారీ విజయం సాధించిన సందర్భంగా టీచర్స్ అందరికి కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలుపుతూ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ టీచర్స్ ఎమ్మెల్సీ అసెంబ్లీ కన్వీనర్ సుధవేణి మహేష్ కోరుట్ల పట్టణ కన్వీనర్ అక్కనపల్లి వెంకటరమణ పట్టణ ప్రధాన కార్యదర్శిలు చిట్యాల నవీన్ చెట్లపల్లి సాగర్ మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ సీనియర్ నాయకులు తిరుమల వాసు చిరుమళ్ళ ధనుంజయ్ ఉరుమడ్ల చరణ్ పోతుగంటి శ్రీనివాస్ గిన్నెల శ్రీకాంత్ ఎర్ర రాజేందర్ కంఠం ఉదయ్ భారతీయ జనతా యువమోర్చా పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్ సాగిడే మహేష్ తోట దుర్గాప్రసాద్ చింతకింది గోపాల్ ఓం ప్రకాష్ ఎంఏ తహర్ నెమూరు విజయ్ గడ్డం రాజశేఖర్ పంబాల అజయ్ తైదాల ప్రశాంత్ దామరవన్ ఉప్పులూటి రాఘవులు రాధారపు సత్యనారాయణ మిట్టపల్లి రవీందర్ హనుమంతు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



మెట్ పల్లి మార్చి 04 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు ఎండీ జాఫర్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా మామిడి రాజశేఖర్ రెడ్డి బైండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఫోక్సో కేసులో నిందితుడి అరెస్ట్



కోరుట్ల మార్చి 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పిట్టల శ్రీధర్ (40) అనే వ్యక్తి క్రైమ్ నెంబర్ 381 /20019 న ఫోక్సో కేసులో నిందితుడు అట్టి వ్యక్తిపై జగిత్యాలలోని పోక్సో కోర్టు నాన్ బెయిలేబుల్ వారెంట్ జారీ చేయడంతో తేదీ 4 3 2025 మంగళవారం అట్టి వ్యక్తిని పట్టుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించడమైనది

## వెంకటేశ్వర దేవాలయ హుండీ లెక్కింపు

కోరుట్ల మార్చి 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో తేదీ 7 3 2025 శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు భక్తుల సమక్షంలో ఆలయ మండపంలో హుండీ విప్పి లెక్కించుటకు నిర్ణయించడమైనదని ఆలయ ఈవో ఎం విక్రమ్ తెలియజేశారు

## మీనాక్షి నటరాజన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సింగిరెడ్డి నరేష్ రెడ్డి




కోరుట్ల మార్చి 04 (వుదయం ప్రతినిధి) హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగిన జాతీయ ప్రజా ఉద్యమాల వేదిక 30వ సంవత్సరం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మీనాక్షి నటరాజన్ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గల్ఫ్ కన్వీనర్ భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నెగూడ మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి

## హనుమాన్ దేవాలయ హుండీ లెక్కింపు

కోరుట్ల మార్చి 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో తేదీ 7 3 2025 శుక్రవారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు భక్తుల సమక్షంలో విప్పి లెక్కించుటకు నిర్ణయించడమైనది కావున దేవాలయం యొక్క హుండీలు విప్పి లెక్కించుటకు నిర్ణయించడమైనదని ఆలయ ఈవో ఏం విక్రమ్ తెలియజేశారు

## ఇంటర్ పరీక్ష నిర్వహణకు పటిష్ఠ భద్రత జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



జయశంకర్ భూపాలపల్లి మార్చి 04(వుదయం ప్రతినిధి) నేటి నుండి ఈ నెల 25 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని మరియు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ సమీపంలో ప్రజలు గుమిగూడ వద్దని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

## కేపీఎస్ విద్యార్థులకు ఎలక్ట్రానిక్ ప్రోడక్ట్ మేకింగ్ వర్క్ షాప్



కోరుట్ల మార్చి 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పబ్లిక్ స్కూల్ లో తెలంగాణ ఇన్నోవేటర్ వైజ్ఞానిక తపస్వి సెన్సార్ మల్లేశం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఎల్ఈడి బల్బుల తయారీ
చేయడం వర్క్ షాప్ నిర్వహించినట్లు కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు కోరుట్ల పట్టణంలో మన జిల్లాలో మన రాష్ట్రంలో మనదేశంలో ప్రాడక్ట్ తయారవుతే యువతకు ఉపాధి కల్పన జరుగుతుందని ఉద్దేశంతో మేకిన్ ఇండియా లోకల్ ఫర్ లోకల్ ప్రోడక్ట్ కు ప్రాదాన్యత ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు విద్యార్థులకు ప్రోడక్ట్ మేకింగ్ నేర్పిస్తే నిరుద్యోగ సమస్యతో బాధపడకుండా ఉపాధి కల్పించే స్థాయిలో ఎదుగుతారని ఉద్దేశంతో ఎలక్ట్రానిక్ ప్రోడక్ట్ మేకింగ్ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగిందని ఈ వర్క్ షాప్ లో దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొని 500 ల ఎల్ఈడి బల్బులను స్వయంగా తయారు చేశారని ఈ సదస్సు లో విద్యార్థులకు లెడ్ బల్బ్ లో వాడే వివిధ కాంపౌండ్స్ పై అవగాహన పవర్ సేవింగ్ వివిధ అంశాలపై అవగాహన కల్పించిన మల్లేశం ను కెపిఎస్ ప్రిన్సిపాల్ స్టూడెంట్స్ టీచర్స్ సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ఇంకా ముందు ముందు నిత్య జీవితంలో ఉపయోగపడే రియల్లీస్టిక్ ప్రాక్టికల్ వర్క్ షాప్ నిర్వహిస్తామన్నారు

## కొడుకులకు కోడళ్లకు కౌన్సిలింగ్



జగిత్యాల మార్చి 04 (వుదయం ప్రతినిధి) కన్న తల్లిదండ్రులన పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ బాగోగులు చుసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు మంగళవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆ కొడుకులు కూతుర్లను కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్ధన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించారు తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురి చేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని మాయ మాటలతో బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు జిల్లా కేంద్రానికి చెందిన లగిశెట్టి లస్మయ్య కాంతమ్మ అనే వృద్ధ తల్లిదండ్రులను వారి ముగ్గురు కుమారులు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో నివసిస్తున్న వృద్ధ తల్లిదండ్రులు శనగుర్తి నారాయణ పరమేశ్వరమ్మ లను జగిత్యాల లోనే వివిధ వ్యాపారాలు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు కోడళ్లు నిరాదరిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని జిల్లా కేంద్రానికే చెందిన సాతంశెట్టి కనకయ్య వరమ్మలను వారి కుమారుడు నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తున్నప్పటికీ పోషించడం లేదనే కారణంగా గొల్లపల్లి పెగడపల్లి ధర్మపురి మల్యాల కొడిమ్యాల మండలాలకు చెందిన వృద్ధ తల్లిదండ్రులు సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులి హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేశారు ఈ మేరకు సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గౌరిశెట్టి విశ్వనాథం వెల్ముల ప్రకాశ్ రావు దిండిగాల విఠల్ బైరి రాధ విజయలక్ష్మి తదితరులు ఆ కనికరం లేని కొడుకులు కోడళ్లకు కూతుర్లకు మంగళవారం కౌన్సెలింగ్ ఇవ్వడంతో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని లేకుంటే తమపై చట్ట ప్రకారం ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని నోటరీ అఫిడవిట్ పై ఒప్పంద పత్రం రాసిచ్చారు

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలి



బెల్లంపల్లి, మార్చి04 (వుదయం ప్రతినిధి) విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలని తాండూరు తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్ అన్నారు. మంగళవారంతాండూరు మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలకు జిల్లా కలెక్టర్ అదేశాను సారం తహశీల్దార్ తన సొంత ఖర్చులతో 100 పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యమానికి ముఖ్య అతిధులుగా సిఐ కుమారస్వామి, ఎంపిడిఓ శ్రీనివాస్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. రాబోయి పరీక్షలకు నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని దృఢ సంకల్పం, పట్టుదలతో విజయతీరాలను చేరేవరకు తప్పకుండా శ్రమిస్తే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి పరీక్షలలో 10/10 జి పి మార్కులు సాధించి శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులకు పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. అంతకుముందు పాఠశాల పరిసరాలను, వంటగదిని తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాదారం ఎస్ ఐ సౌజన్య, ఆర్ఐ ఏజజోద్దీన్, ఎస్ ఓ కవిత, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేయూత

**చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి మార్చి 4 (వుదయం ప్రతినిధి): మండలంలోని మైలారం, పెర్కవేడు, కొండాపురం, బురహాన్ పల్లి, గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చేయూతగా నగదు, నిత్యవసర సరుకులను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాసరెడ్డి, లేతకుల రంగారెడ్డి, తాళ్లపల్లి సంతోష్ గౌడ్, గజవెల్లి ప్రసాద్, చిన్నాల రాజబాబు, భాష బోయిన సుధాకర్, చందు రాము, ఎండి యూసుఫ్, గబ్బెట యాకయ్య చిర్ర దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ తల్లి, కంఠమహేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎస్సార్



జయశంకర్ భూపాలపల్లి మార్చి 04(వుదయం ప్రతినిధి) భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం చిన్నకోడెపాక గ్రామంలో రెండు రోజుల క్రితం ప్రతిష్టించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి, కంఠమహేశ్వరస్వామి వారిని మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా ఎమ్మెల్యేకు నేతలు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ తల్లి, కంఠమహేశ్వరస్వామి వార్ల ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. భక్తుల పాలిట కొంగు బంగారంగా రేణుకా ఎల్లమ్మ తల్లి నిలిచిందన్నారు. చిన్నకోడెపాక గ్రామంలో ఆలయాల అభివృద్ధి, గ్రామ అభివృద్ధి కొరకు తన వంతుగా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి మార్చి 04(వుదయం ప్రతినిధి) భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు, పరీక్షా హాళ్ల పరిస్థితులు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, సీసీ కెమెరా పర్యవేక్షణ మరియు మార్గదర్శకాల అమలును పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 3,615మంది విద్యార్థులు పరీక్ష వ్రాయుటకు జ 8 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమై మార్చి 25వ తేదీ వరకు జరుగానున్నాయని తెలిపారు. పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేశామన్నారు. జిల్లాలో 34 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు ఉండగా ప్రథమ సంవత్సరంలో 1,820, ద్వితీయ సంవత్సరంలో 1,795 మంది మొత్తం 3,615 మంది హాజరవుతున్నారని తెలిపారు. 220 మంది ఇన్విజిలేటర్లు, 16 మంది సీఎస్, డీఓలు, మాస్ కాపియింగ్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్లను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించామని పేర్కొన్నారు. ప్రత్యేక బస్సులు ఏర్పాటు ద్వారా విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి ఉదయం, మధ్యాహ్న సమయాలలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల సౌకర్యం 8008878060 ఫోన్ నంబర్ తో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని, విద్యార్థులకు కావాల్సిన సమాచారం కొరకు ఫోన్ నంబర్ కు కాల్ చేయాలని ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఏలాంటి సమస్యలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో ఆలోచిస్తే సత్ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
విద్యార్థులను నిశిత తనిఖీ తదుపరి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, సెల్ ఫోన్స్, వాచీలు, కాలిక్యూలేటర్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరని ఆయన తెలిపారు. విద్యార్థులు మంచిగా పరీక్షలు వ్రాయాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షిస్తూ విద్యార్థులు వత్తిడికి గురికాకుండా నిర్భయంగా పరీక్షలు వ్రాయాలని బెస్ట్ విషెస్ తెలిపారు. అనంతరం డిగ్రీ, జూనియర్ కళాశాలలో నీట్ పరీక్షా కేంద్రం ఏర్పాటు సౌకర్యాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 500 గ్రాముల గంజాయి పట్టివేత.... నిందితుడని అరెస్టు చేసిన పోలీసులు...



చంద్రుగొండ, మార్చి 04 ( వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డి.ఎస్.పి పర్యవేక్షణలో సిఐ మార్గదర్శకంలో విశ్వసనీయ సమాచారం మేరకు 03-03-2025 సోమవారం రోజున ఒక వ్యక్తి గంజాయి తరలిస్తున్నాడని సమాచారం ఆధారంగా క్లోజ్ టీం బృందంతో వెహికల్ తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో అతడిని ఆపి తనిఖీ చేయగా 500 గ్రాముల గంజాయి నిర్ధారణ అయింది. నిందితుడిని విచారించగా అతను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చంద్రుగొండ గ్రామానికి చెందిన దాసరి వెంకటేశ్వరరావుగా గుర్తించి, అతని వద్ద ఉన్న 500 గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్, పల్సర్ బైక్ ను స్వాధీన పరుచుకున్నాము. నిందితుడిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసి, తదుపరి విచారణ నిమిత్తం కోర్టులో హాజరు పరిచామని ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శివరామకృష్ణ మాట్లాడుతూ.... యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి, జలసాల కోసం, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని అత్యాశతో గంజాయి, మాదకద్రవ్యాలు వంటి వాటికి ప్రభావానికి లోనుకాకుండా ఉండాలని, ఇలాంటి నేరాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఏవైనా అనుమానస్పదమైన కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## శంకరపట్నం లోబీజేపీ శ్రేణుల సంబరాలు...



శంకరపట్నం మార్చి04(వుదయం ప్రతినిధి): ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య గెలుపుతో బీజేపీ శ్రేణులు మండల కేంద్రంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం అనిల్ మాట్లాడుతూ మోదీ నాయకత్వంపై విశ్వాసంతో ఉపాధ్యాయులు మల్క కొమరయ్యకు ఓట్లు వేసి గెలిపించారని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించి చరిత్ర సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, దొంగల రాములు, రసమల్ల శ్రీనివాస్, కొయ్యడ కుమార్ యాదవ్, చర్ల శ్రీనివాస్, నిమ్మిశెట్టి సంపత్ ,అంతం రాజిరెడ్డి, దాసరపు నరేందర్ ,బిజిలి సారయ్య, చిక్కుల శ్రీకాంత్, పల్లె శివారెడ్డి, పడాల వెంకటలక్ష్మి, పల్లె శివారెడ్డి, మాందాడి జగ్గారెడ్డి, దాసరి సంపత్, బొజ్జ సాయి ప్రకాష్, బోడ సుధాకర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

